మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# యువత మాదక ద్రవ్యాల వల్ల జరిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలి..

**వనపర్తి ప్రతినిధి మే 27 ప్రభాతవార్త :** యువత మాదక ద్రవ్యాల వినియోగం , చెడు అలవాట్లు నుండి దూరం ఉండే విధంగా కళాశాలలు ప్రారంభం అయ్యే విధంగా నాటి నుండి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఐ.డి.ఒ.సి కాన్ఫరెన్స్ హాల్లో జూమ్ మీటింగ్ ద్వారా మాదక ద్రవ్యాల నియంత్రణ జిల్లా స్థాయి సమావేవాన్ని జిల్లా కలెక్టర్ అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని అడ్మిషన్లు పూర్తి అయిన వెంటనే కళాశాలల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకు ఒక ప్రత్యేక నోడల్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండా పోలీస్, వైద్య ఆరోగ్య వాఖ ద్వారా తగు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో గంజాయి సాగు అయ్యే ప్రమాదం ఉందని , దీనిని అరికట్టేందుకు వ్యవసాయ , అటవీ శాఖ, పోలీస్ శాఖ ద్వారా సమిష్టి గా నిఘా ఉంచాలని ఆదేశించారు. సాగు చేస్తూ పట్టుబడితే క్రిమినల్ కేసులు పెట్టడమే కాకుండా రైతుబంధు రద్దుచేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, తహసిల్దార్ కిషన్ నాయక్, జూమ్ ద్వారా అదనపు ఎస్పీ రామదాసు తేజావత్ ఆర్డీఓ పద్మావతి , డ్రగ్ ఇన్స్పెక్టర్ తసీల్దారులు పాల్గొన్నారు.



ఐ.డి.ఒ.సి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## శాంతి భద్రతల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి..

### ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి :ఎస్పీ

**గద్వాల ప్రతినిధి మే 27 ప్రభాతవార్త :** సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 12 మంది భాధితుల నుంచి ఎస్పీరితి రాజు ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుల పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదుల పై వెంటనే చర్యలు చేపట్టాలని, విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోని , నివేదికను అందజేయాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులలో భార్య భర్తల గొడవ కు సంబంధించి - 01 ఫిర్యాదు . భూ వివాదాలు, గొడవలకు సంబంధించి -04 ప్లాట్ కబ్జాకు సంబంధించి - 03 పైపు లైన్ ధ్వంసం కు సంబంధించి -01 మినుములు కొనుగోలు చేసిన వ్యక్తి డబ్బులు ఇవ్వడం లేదని - 01 ఇతర అంశాలకు సంబంధించి - 02 ఫిర్యాదులు వచ్చాయి.



ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మహిళతో మాట్లాడుతున్న ఎస్పీ

## ఇసుక మాఫియాపై కఠిన చర్యలు..

### గృహ నిర్మాణాలకు నాణ్యమైన ఇసుకను అందుబాటులో ఉంచాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




ఐ.డి.ఒ.సి కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి కమిటీతో సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి మే 27 ప్రభాతవార్త :** గృహ నిర్మాణాలకు, ప్రభుత్వ పనులకు నాణ్యమైన ఇసుకను అందుబాటులో ఉంచే విధంగా తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఐ.డి.ఒ.సి కాన్ఫరెన్స్ హాల్లో మన ఇసుక వాహనం పై జిల్లా స్థాయి కమిటితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ఇసుక మాఫియా లేకుండా చేసేందుకు పంచాయతీ సెక్రటరీ నుండి అనుమతి పొందిన గృహ నిర్మాణాలకు, ఇంజనీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో జరుగుచున్న ప్రభుత్వ నిర్మాణ పనులకు నాణ్యమైన ఇసుకను ప్రభుత్వ ధరకు సరఫరా చేసేవిధంగా తహశీల్దార్లు వే బిల్లు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. స్థానిక అవసరాలకు ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం వే బిల్లులు ఇవ్వాలని, అనుమతి కంటే ఎక్కువ ఇసుక తరలిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంజనీరింగ్ శాఖలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంత మేరకు ఇసుక అవసరం ఉందో జిల్లా యంత్రాంగానికి దరఖాస్తు చేసుకోవాలని అధికారులను సూచించారు అక్రమ ఇసుక తరలింపుపై రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ , ఏ.డి.మైన్స్ పి. శ్రీనివాస్,తహసిల్దార్ కిషన్ నాయక్, జూమ్ యాప్ ద్వారా తహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల్లో తనిఖీలు..

### మహబూబ్‌నగర్‌లో మెట్రోలజీ శాఖ అధికారుల విస్తృత తనిఖీలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 27 ప్రభాతవార్త :** పెట్రోల్ బంక్‌లపై అందుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో లీగల్ మెట్రాలజీ శాఖ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి. రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం పలు పెట్రోలు పంపులపై తనిఖీలు నిర్వహించారు. అందులో ముఖ్యంగా హైటెక్ ఫిల్లింగ్ స్టేషన్, కైలాష్ ఆటో సప్లైస్, రామేశ్వర ఫిల్లింగ్ స్టేషన్, ఆర్ఎస్ రాటీ ఫిల్లింగ్ స్టేషన్‌లపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఎటువంటి ఉల్లంఘనలు బయలుపడలేదు. ఈ సందర్భంగా పెట్రోల్ పంపు వారు ప్రతిరోజు తమ పెట్రోల్ పంపులు సరిగా పని చేస్తున్నాయా లేదా అనే విషయాన్ని పెట్రోల్, డీజిల్ డెలివరీ ద్వారా నిర్ధారించుకున్న తర్వాతే వారి పంపులను వాడాలి. వారి పంపులకు ప్రతి సంవత్సరం విధిగా వెరిఫికేషన్ సర్టిఫికెట్ తీసుకోవాలి. వెరిఫికేషన్ సర్టిఫికెట్ కాల పరిమితి ముగిసిన తర్వాత వాడినట్లయితే వారిపై కేసు నమోదు అవుతుంది. కావున పెట్రోల్ పంపు వారు తప్పనిసరిగా వెరిఫికేషన్ చేయించుకుని సర్టిఫికెట్ తీసుకున్నాకే వాడాల్సి ఉంటుంది. వినియోగదారులు కోరినట్లయితే ఐదు లీటర్ల క్యాన్‌తో డెలివరీలను చెక్ చేసి చూపించాలని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి. రామకృష్ణ పేర్కొన్నారు. పై నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా వినియోగదారులు వారికి ఎటువంటి కంప్లైంట్ ఉన్న లీగల్ మెట్రాలజీ శాఖ కార్యాలయంను సంప్రదించవచ్చుని లేదా వాట్సాప్ ద్వారా ఫోన్ నంబర్ 9010651783కు కంప్లైంట్ నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.








పెట్రోల్ బంకుల్లో తనిఖీలు చేపట్టిన అధికారులు

# బదిలీలకు.. సన్నాహాలు..



- ఎన్నికల ఫలితాల అనంతరం ముహూర్తం
- వచ్చేనెల 5 నుంచి ప్రారంభించేందుకు ఏర్పాట్లు
- క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయిదాకా
- తహసిల్దార్ నుండి కలెక్టర్ దాకా బదిలీలకు రంగం సిద్ధం
- ఉద్యోగ సంఘాలతోనూ చర్చించినట్లు సమాచారం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 27 ప్రభాతవార్త :** బదిలీల ప్రక్రియ ప్రారంభం కానున్నది. ఎన్నికలు పూర్తవడంతో ఇప్పుడు పూర్తిస్థాయిలో పరిపాలనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టి సారించినట్లు తెలుస్తుంది. ప్రభుత్వ శాఖల్లో సుదీర్ఘకాలంగా ఒకేచోట పాతుకుపోయిన వారికి స్థానచలనం కలిగించనున్నారా? ఆ స్థానాల్లో సమర్థులైన అధికారులను నియమిస్తారా? ఇందుకోసం పాలనా యంత్రాంగంలో తహసిల్దార్ మొదలు సీనియర్ ఐఎఎస్ అధికారి దాకా అన్ని స్థాయిల్లో భారీ బదిలీలకు కసరత్తు జరుగుతోందా? అంటే అవుననే చెప్పవచ్చు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ పూర్తవ్వగానే కోడ్ ముగుస్తుంది. జూన్ 5 తర్వాత ప్రభుత్వ యంత్రాంగంలో భారీ ప్రక్షాళన ఉంటుందని సమాచారం. వరుసగా బదిలీల ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

**అవినీతిపై ఉక్కుపాదం...**

రేవంత్ సర్కారు అధికారంలోకి రాగానే అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ)ని బలోపేతం చేసింది. ఆ శాఖలో సమర్థులైన అధికారులతో పాటు కోర్టుల్లో కేసులు బలంగా నిలబడి, నిందితులకు శిక్షపడేలా పకడ్బందీ చార్జిషీట్లు రూపొందించే సిబ్బంది, నిందితులు బెయిల్ పిటిషన్‌తో కోర్టులను ఆశ్రయిస్తే శక్తిమంతమైన కౌంటర్ వేసే సామర్థ్యమున్న సిబ్బందిని ఏసీబీకి తీసుకొచ్చింది. దాంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది మొదలు అవినీతి అధికారులపై దాడులు పెరిగాయి. ఆదాయానికి మించి ఆస్తులున్న అధికారుల అరెస్టులు కూడా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో కొన్ని శాఖల్లో ఉన్నతాధికారులు మొదలు మధ్యస్థాయి అధికారులను బదిలీ చేయాలని రేవంత్ సర్కారు నిశ్చయించినట్లు తెలుస్తోంది.

**ఒకేచోట ఉన్నవారిపై దృష్టి...**

గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు బదిలీలు జరిగినా ఒకేచోట తిష్టవేసిన వారిపై సర్కారు ఇప్పుడు దృష్టి సారించినట్లు సమాచారం. కొత్త జిల్లాల విభజన సమయంలోనూ ఆర్డర్ టు సర్వ్ కింద సర్దుబాట్లు జరిగినా కొందరు ఒకేచోట ఉండిపోయారని గుర్తించింది. నిబంధనల ప్రకారం రెండేళ్లకు మించి ఒకేచోట పని చేసేవారిని బదిలీ చేయాలి. ఈ క్రమంలో ఆర్థిక, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, పురపాలక పట్టణాభివృద్ధి, వ్యవసాయం విద్యుత్, పంచాయతీరాజ్, రోడ్లు, భవనాలు, రవాణా ఇలా అన్ని శాఖల్లో బదిలీలు చేపట్టేందుకు సర్కారు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఒకరిద్దరు కీలక ఐఏఎస్ అధికారులను, పెద్ద సంఖ్యలో ఐపీఎస్‌లను బదిలీ చేయనున్నట్లు సమాచారం. పోలీస్ శాఖలో ఇన్స్‌పెక్టర్లు సమాచారం. పోలీసు శాఖలో ఇన్స్‌పెక్టర్లు మొదలు ఎస్పీల ద్వారా రెవెన్యూ శాఖలో తహసిల్దార్ మొదలు ఆర్డీఓ, డిఆర్ఓ కలెక్టర్ వరకు బదిలీలు ఉంటాయని స్పష్టమౌతుంది. అటు పంచాయతీరాజ్ శాఖలో ఎక్స్‌టెన్షన్ అధికారులతో పాటు డివిజనల్ పంచాయతీ ఆఫీసర్లు, జిల్లా పంచాయతీ ఆఫీసర్లు (డిపిఒ), జిల్లా పరిషత్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్లకు స్థానచలనం తప్పదని తెలుస్తోంది. మరోవైపు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో కొంతమంది సబ్ రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లు, డిఐజిలను బదిలీ చేయనుంది. ఈ శాఖలో 2023 ఆగస్టులో భారీ స్థాయిలో బదిలీ జరిగాయి. కొంత మంది సబ్ రిజిస్ట్రార్లు, కింది స్థాయిలో అధికారుల బదిలీలు జరగలేదు. వీరివల్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు చెడ్డపేరు వస్తోందన్న ఆరోపణలున్నాయి. ఇలాంటి వారిపై ప్రభుత్వం దృష్టిపెట్టిందని సమాచారం. వీటితో పాటు ఇంటెలిజెన్స్ నివేదికలు, ఉద్యోగ సంఘాల నేతలతో అంతర్గత చర్చలు జరిగిన సమయంలో సేకరించిన వివరాలను తాజా బదిలీల్లో పరిగణనలోకి తీసుకునే అవకాశాలున్నట్లు సచివాలయ వర్గాలు చెబుతున్నాయి.

## మృతుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం...

### - ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 27 ప్రభాతవార్త:** అకాల వర్షాల కారణంగా మృతి చెందిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, ప్రభుత్వ పరంగా వారికి నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, కాంగ్రెస్ మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవి అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రిలో మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, డాక్టర్ మల్లురవి మాట్లాడుతూ తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న డైరీ షెడ్డు కూలి ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కూతురు, ఇద్దరు అడ్డా కూలీలు అక్కడికక్కడే మృతి చెందడం, తెల్కపల్లి మండలం లో 13 సంవత్సరాల బాలుడు పిడుగుపాటుకు గురై మృతి చెందడంతో మృతులు కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు.



కూలిపోయిన ఇంటిపైకప్పును పరిశీలిస్తున్న దృశ్యం



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇలాంటి అకాల విపత్తులు జరగడం చాలా బాధకరమని, ప్రభుత్వ పరంగా రావాల్సిన ఆర్థిక సహాయాన్ని వీలైనంత త్వరగా మృతుల కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం చెల్లించే విధంగా జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, వారం, పది రోజుల్లో బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా నష్ట పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా వివిధ గ్రామాల్లో అకాల వర్షంకారణంగా దెబ్బతిన్న ఇండ్ల బాధితులను పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. అంతకు ముందు ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి ప్రభుత్వాసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

## కౌంటింగ్ విధులు పకడ్బందీగా నిర్వహించాలి..

- ఒక్కో కౌంటింగ్ హాల్లో 14 టేబుళ్లు ఏర్పాటు
- ప్రతి టేబుల్‌కు ఒక సూపర్‌వైజర్ ఇద్దరి సహాయకుల నియామకం
- మహబూబ్‌నగర్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవినాయక్
- కౌంటింగ్ సిబ్బందికి సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో శిక్షణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 27 ప్రభాతవార్త :** జూన్ 4న నిర్వహించే మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ కౌంటింగ్ ఎన్నికల నిబంధల ననుసరించి విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించే కౌంటింగ్ సూపర్‌వైజర్‌లు, కౌంటింగ్ అసిస్టెంట్‌లు, మైక్రో అబ్జర్వర్‌లకు కౌంటింగ్ నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ సిబ్బంది విధులను జాగ్రత్తగా నిర్వహించాలని, పాలమూరు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల్లో సమయ పాలన పాటించాలని సూచంచారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

కౌంటింగ్ కేంద్రాల్లో అనధికార వ్యక్తులు అనుమతించబడరని, ప్రతి ఒక్కరు ఐడెంటిటీ కార్డు ధరించాలని అన్నారు. పోటీ అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది అందరూ కౌంటింగ్ హాల్ వద్దకు సకాలంలోకి చేరుకోవాలని తెలిపారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ సిబ్బంది (కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సహాయకులు , మైక్రో అబ్జర్వర్లకు) శిక్షణ ద్వారా అన్ని అంశాలు నేర్చుకోవాలని అన్నారు. అదనపు పాలనాధికారులు శివేంద్రప్రతాప్, మోహన్‌రావులు మాట్లాడుతూ కౌంటింగ్ సిబ్బంది ఈవిఎం కౌంటింగ్ పద్ధతులను తప్పక అనుసరించాలని అన్నారు. ఒక్కో కౌంటింగ్ హాల్‌లో 14 టేబుళ్లు

- మిగతా2లో..

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : ఎస్‌పి హర్షవర్ధన్

### ప్రజావాణికి 15 ఫిర్యాదులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 27 ప్రభాతవార్త :** వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వీలైనంత సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ హర్షవర్ధన్ సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదుదారులతో ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యలను ఎస్పీకి తెలియజేసి ఆర్జీలను సమర్పించారు. వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుదారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. మొత్తం 15 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహభావంగా మెలగాలని తెలిపారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్

## మంత్రి జూపల్లి పైన నిరాధరమైన ఆరోపణలు

### ఖండించిన కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల మే 27 ప్రభాతవార్త :** నిరంతరం ప్రజల కోసం పని చేస్తూ కొల్లాపూర్ అభివృద్ధి కోసం పనిచేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు పైన నిరాధరమైన ఆరోపణలు చేసేది అని వీపనగండ్ల మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. వారు ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి హత్యను ఖండిస్తూ అదే స్థాయిలో మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డిని, కేటీఆర్ ,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై విరుచుకుపడ్డారు సోమవారం నాడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఆ పార్టీ మండల అద్యక్షుడు వల్లభాపురం నారాయణరెడ్డి మాజీ రైతుబంధు అద్యక్షుడు ఎత్తం కృష్ణయ్య రవీందర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి రగునాథ్ రెడ్డి మాట్లాడుతూ చిన్నంబావి మండలం లక్ష్యం పల్లి గ్రామంలో జరిగిన క్షదర్ రెడ్డి హత్య హనుమానుషమని ఆయనను చంపిన వ్యక్తులను వెంటనే పోలీసులు పట్టుకొని అరెస్టు చేయాలని వారు ఈ సందర్భంగా పోలీసు అధికారులను డిమాండ్ చేశారు అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుపై వచ్చినటువంటి ఆరోపణలు ఖండిస్తూ 25 సంవత్సరాలు కొల్లాపూర్ నియోజకవర్గంలో పరిపాలన కొనసాగించినటువంటి జూపల్లి కృష్ణారావు ఎలాంటి హత్యలు హింసలు చేయనటువంటి వ్యక్తిపై బిఆర్ఎస్ కార్యకర్తలను చంపారు అని లేని అబండాలను అంటగట్టడం బిఆర్ఎస్ పార్టీకి గాని ఆ పార్టీ కార్యనిర్వాహక

- మిగతా2లో..

# పల్లెర్ల హనుమంతరావు సేవలు మరువలేనివి

**విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు**

**మహబూబ్‌నగర్ డిసిసి కార్యాలయంలో హనుమంతరావు జయంతి వేడుకలు**

**నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 27 ప్రభాతవార్త :** జిల్లాకు చెందిన పల్లెర్ల హనుమంతురావు విద్యాశాఖ మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పల్లెర్ల హనుమంతరావు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నో విద్యా సంస్థలకు స్థాపన కోసం పల్లెర్ల హనుమంతరావు చేసిన కృషిని మరువలేమని అన్నారు. అనంతరం పండత్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ దేశానికి నెహ్రూ చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. నెహ్రూ ఆశయ సాధన కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్‌కుమార్, సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు రాములు యాదవ్, ఫహీమ్, అజ్మత్ అలీ, నాగరాజు, కిషన్ నాయక్, మాధవరెడ్డి, అక్బర్, అంతయ్య, జహీర్, షేక్‌బాబుమియా, వెంకటలక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉద్యమకారుడి జన్మదిన వేడుకలు

**హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు రావుల**



**కొత్తకోట మే 27 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సాదనలో 10 జిల్లాల బైక్ యాత్ర చేపట్టిన తెలంగాణ ఉద్యమకారుడు శేఖర్ గౌడ్ జన్మదన వేడకలు కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో ఘనంగా జరిగాయి ఈ జన్మదిన వేడుకలను మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శాలువతో సన్మానించి అభినందించారు. అదేవిధంగా జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ , మాజీ సర్పంచ్ యాదయ్య కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్ , గ్రామ అద్యక్షులు హోటల్ రాజు, సీనియర్ నాయకులు నరోత్తమ్ రెడ్డి , మాజీ వార్డు సభ్యులు కుర్మయ్య,సాయిలు, లాంబడి అంజి నాయక్, బాలయ నాయక్, రాజు నాయక్, వాకిటి నర్సింహా, దారమోని మొగులయ్య , బాబు, వడ్డే నాగరాజు, బక్క గోవర్దన్, కొత్త నర్సింహా, వెంకటేష్ సాగర్, గంగాధర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# భూత్పూర్ పీహెచ్‌సీలో ఒకే రోజు మూడు సుఖప్రసవాలు..!!

**భూత్పూర్,మే 27,ప్రభాతవార్త :**నేను రాను బిడ్డో సర్కారు దవాఖానంగ కు అన్నది నాటి మాట. కానీ నేడు ప్రభుత్వ దవాఖానాలు కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా నిపుణులైన వైద్యులచే విశిష్ట సేవలందిస్తున్నాయి.భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో సోమవారం ఒకేరోజు ముగ్గురు మహిళలకు ఆసుపత్రి వైద్యులు,నర్సులు ఎలాంటి సర్జరీ లకు తావివ్వకుండా సుఖంగా కాన్పులు చేశారు.ఆసుపత్రిలో కాన్పయిన వారిలో భూత్పూర్‌కు చెందిన నేహా బేగం(24) మగశిశువుకు జన్మనివ్వగా,ఇదే పట్టణానికి చెందిన సంగీత(20) ఆడశిశువుకు,అమిస్తాపూర్‌కు చెందిన అనూష(20) మరో ఆడశిశువుకు జన్మనిచ్చారు.భూత్పూర్ ఆసుపత్రిలో ముగ్గురికి ఒకేరోజు కాన్పులు చేసిన ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్,హెల్త్ సూపర్‌వైజర్ యాదమ్మ,నర్సు స్వాతితో పాటు సీహెచ్‌ఓ ఆయూబ్‌ఖాన్‌లను పలువురు ప్రశంసించారు.



# కౌంటింగ్ విధులు పకడ్బందీగా నిర్వహించాలి..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఏర్పాటు చేయబడతాయని, ఒక్కో టేబుల్‌కు ఒక సూపర్‌వైజర్, ఇద్దరు సహాయకులు, ఒక మైక్రో అబ్జర్వర్‌ను నియమించడం జరుగుతుందని అన్నారు. సిబ్బంది కౌంటింగ్ విధి విధానాలను తప్పక అవగతం చేసుకోవాలని అన్నారు. శిక్షణ నోడల్ అధికారి డా. శ్రీధర్ సుమన్ సిబ్బంది వివరాలు తెలిపారు. ఈ శిక్షణలో 83 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు, 98 మంది సహాయకులు, 75 మంది మైక్రో అబ్జర్వర్లు, 12 మంది ట్యాబ్యులేషన్ సిబ్బంది పాల్గొన్నారని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సహాయక రిటర్నింగ్ అధికారులు, డీఈఓ రవిందర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భాస్కర్, మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్, శ్రీకాంత్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్



హాజరైన అధికారులు

# మంత్రి జూపల్లి పైన నిరాధరమైన ఆరోపణలు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

నాయకుడు కేటీఆర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హర్షవర్ధన్ రెడ్డికి తగదని వారు హితువు పలికారు ఐదు సంవత్సరాల కాలంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో శాంతిభద్రతలు నశించి జూపల్లి కృష్ణా రావుకు సంబంధించిన అనుచరులను పోలీస్ స్టేషన్లో పెట్టి కేసులు వేసి హింసించినటువంటి ఘనత హర్షవర్ధన్ రెడ్డి ది అని వారు తీవ్రంగా దూషించారు ఎలాంటి తప్పులు చేయని మంత్రిపై శ్రీధర్ రెడ్డి హత్య గాని గంట్రావుపల్లి లో జరిగిన మల్లేష్ హత్య గాని ఆయనపై అంటగట్టి దురేద్దేశానికి పాల్పడుతున్నారని రాజకీయ ఎత్తుగడలలో ఇదొక భాగమని వారు విమర్శించారు చనిపోయిన శవాల పైన రాజకీయాలు చేయడం కేటీఆర్ కె తగునని వారు అన్నారు. ఇప్పటివరకు శ్రీధర్ రెడ్డి హత్య ఎవరు చేశారని తెలియనప్పటికి మంత్రి చేశాడని ఎలా చెప్తారని వారు అన్నారు గ్రామాలలో ప్రజలను రెచ్చగొట్టి తమ పదం గడుపుకోవాలని బిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని అది ఎప్పటికి జరగదని వారు అన్నారు. శ్రీధర్ రెడ్డి హత్య రాత్రి జరిగితే ఆ వెంబడే హర్షవర్ధన్ రెడ్డి హుటాహుటిన హైదరాబాదు నంచి వచ్చి ఈ హత్యకు కారణం కృష్ణా రావే అని ఎలా చేప్పగలుగుతాడు అని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా ఆధారాలు చూపించాలని వారు డిమాండ్ చేవారు ఈ విలేకరుల సమావేశంలో వీపనగండ్ల మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బసవరాజ్ గౌడ్ వెంకట్ రెడ్డి వంగల సంగం వెంకటస్వామి సుదర్శన్ రెడ్డి మహేష్ నాయుడు సగణముని వెంకటస్వామి అలియాస్ వైయస్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడుపు నింపుతున్న ఉపాధి..

## సుమారు 3500ల మంది కూలీలకు పని

**చిన్నచింతకుంట, మే 27 ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల్లోని వ్యవసాయ కూలీలకు వేసవి కాలంలో వ్యవసాయ పనులు పూర్తయిన తర్వాత కూలీ పనులు దొరకక నానా అవస్థలు పడుతుంటారు. ఈ వ్యవసాయ కూలీలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం కిందపని కల్పిస్తూ వారికి కడుపు నింపుతుంది. ప్రతిరోజు ఆయా గ్రామాల్లోని కాలువలు, చెరువులలో పూడికతీత పనులను కూలీలు చేస్తున్నారు. నిత్యం ఆయా గ్రామాలలో సుమారు 3500ల మంది కూలీలకు ఉపాధి హామీ కింద పని కల్పిస్తున్నారు. కూలీలు చేసిన పనులను కొలత ఆధారంగా వేతనం చెల్లిస్తున్నారు. ఈ సారి ఉపాధి కూలీలకు ఎలాంటి పెండింగ్ లేకుండా కూలీ డబ్బులు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని ఉపాధి హామీ అధికారులు తెలుపుతున్నారు. వ్యవసాయ కూలీలకు ఉపాధిహామీ ఒక వరం లాంటిదని కూలీలు తెలుపుతున్నారు. ప్రతిరోజు ఉపాధి కూలీలకు రూ. 200ల నుంచి రూ. 250 వరకు కూలి చెల్లిస్తున్నామని ఉపాధి హామీ అధికారులు తెలుపుతున్నామని ఉపాధి హామీ అధికారులు తెలుపుతున్నారు. కానీ వేసవిని దృష్టిలో ఉంచుకొని స్థానిక అధికారులు కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదేమైనప్పటికి ఉపాధి హామీ పథకం కింద పని కల్పిస్తూ వ్యవసాయ కూలీల కడుపు నింపుతుందని పలువురు తెలుపుతున్నారు.



చెరువులో పూడికతీత పనులు చేస్తున్న ఉపాధి కూలీలు

# నాణ్యమైన విత్తనాల కొనుగోలు గురించి అవగాహన

**మల్దకల్ మే 27 ప్రభాతవార్త :** అమరవాయి గ్రామం, మల్దకల్ మండలంలో రైతులకి నాణ్యమైన విత్తనాల కొనుగోలు గురించి అవగాహన కార్యక్రమం రైతుల వేదిక నందు నిర్వహించడం ఇందులో భాగంగా వ్యవసాయ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ ద్వారా జారీ చేయబడిన లైసెన్స్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయ్యాలి. కొనుగోలు సమయాలలో తప్పనిసరిగా రసీదు పై విత్తన కంపెనీ, విత్తన రకం పేరు , లాట్ నెంబర్, డీలర్ సంతకం తప్పకుండ ఉండేలా చూడాలి. లూజ్ సంచులు, పగిలిన ప్యాకెట్, డబ్బాల విత్తనాలు, గడువు ముగిసిన విత్తనాలు కొనుగోలు చెయ్యరాదు. విత్తన ప్యాకెట్ సీల్ ఉన్నదా లేదా. విత్తన ప్యాకెట్ పై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరిచూసుకోవాలి. రైతులు అధిక దిగుబడి వచ్చే మంచి పేరు గల విత్తనాలనే ఎంచుకోవాలి రైతులకి ఆశలను అదునుగా చేసుకొని గ్రామాలలో తిరుగుతూ, ఎలాంటి లైసెన్స్ లేకుండా ఎలాంటి బిల్స్ లేకుండా ఎవరైనా విత్తనాలు రైతులకి అమ్మకానికి చూస్తే వెంటనే వ్యవసాయ అధికారులకి సమాచారం అందించగలరు ఇలాంటి వారి వద్ద విత్తనాలని కొని మోసపోవద్దు రైతులకి తెలియజేయడం జరిగింది అదేవిధంగా పత్తి విత్తనం బోల్ గార్డ్ 2 ప్యాకెట్ ధర 864/-రూపాయలు మాత్రమే. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి హారిక , రైతులు పాల్గొన్నారు. అదేవిధంగా సోమవారం కుర్తిరావులచెరువు, పెద్దోడి, మల్లెందొడ్డి గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఖాజాబాషా, సుజాత, రాహుల్ గ్రామాలలో రైతు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

# 102 వ రోజు కొనసాగుతున్న దీక్ష ..

**రేవల్లి మే 26 ప్రభాతవార్త :** రేవల్లి మండల పరిధిలోని బండరావిపాకుల గ్రామం శ్రీ ఏదుల వీరాంజనేయ ప్రాజెక్టులో బండరాయిపాకుల, కొంకలపల్లి 2015 లో ముంపునకు గురయింది. కొందరికి పునరావాసం డబ్బులు రాలేదు. ముగ్గురికి సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం అందలేదు. 102 రోజుల నుంచి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల తీరుకు నిరసనగా బాధితులు దీక్ష 102 రోజుకు చేరింది. స్పందించడం లేదని వ్యక్తం చేస్తున్నారు. దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు. అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించ మని అన్నారు. నెలల గడుస్తున్నా మాకు పునరావాసం డబ్బులు, కొత్త గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలేదని పాత గ్రామంలో దొంగల బెడద ఉందని మాకు భద్రత కల్పించాలని వారు కోరారు. అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించేది లేదని అవసరమైతే దేనికైనా ముందుకు పోతానని సుకుమార్ రెడ్డి అన్నారు. ఒక టోకెన్ నెంబర్ ఇచ్చారు. కానీ ఎలాంటి నష్టపరిహారం నగదును ఖాతాల్లో జమ్మ చేయలేదని అన్నారు. గ్రామంలో కొందరు టెంటు ఎత్తుకెళ్లారు. దీక్షను భంగం చేయాలని చూస్తున్నారు.నష్టపరిహారం డబ్బులు ఇవ్వాలని, అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కొరుతున్నారు.



దీక్ష చేస్తున్న గ్రామస్తులు

# పిఎఫ్‌లో తప్పులను సరి చేయండి: కోళ్ల వెంకటన్న

**చిన్నచింతకుంట, మే 27 ప్రభాతవార్త :** బీడీ కార్మికుల పీఎఫ్‌లో తప్పులను సరి చేయాలని తెలంగాణ ప్రాంత బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కోళ్ల వెంకటన్న పిఎఫ్ ఇన్ఫర్మేషన్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని రెడ్డి మార్క్, వస్తాద్ బీడీ మార్క్ కార్యాలంలో పీఎఫ్ నిధి ఆప్కే నికట్ కింద నారాయణపేట జిల్లా పిఎఫ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ సుందర్ రావుతోపాటు సీనియర్ సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ నరేష్, సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ సాయిలు సందర్శించారు. బీడీ కార్మికుల పీఎఫ్‌లో ఉన్న సమస్యలన్నింటిని, డెత్ రిటైర్మెంట్ క్లెయిమ్‌లు చాలా ఏళ్లనుంచి పెండింగ్‌లో ఫైళ్లను వారు పరిశీలించారు. గత రెండు సంవత్సరాలుగా జాయింట్ డిక్లరేషన్ ఇచ్చిన సెంట్రల్ గవర్నమెంట్ తప్పుడు విధానాల వల్ల సరికాక బీడీ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని, బీడీ యజమానులు సక్రమంగా నిర్వహించడం లేదని ఇదివరకు జరిగిన నిధి ఆప్కే నికేట్ కార్యక్రమాలలో ఆరోపించినప్పటికి పరిష్కారం కాలేదని ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు పి. అరుణ్‌కుమార్, జెఎన్ దేవదానం, చంద్రన్నలు పిఎఫ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్‌ను కలిసి కార్మికుల సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు. మేనేజ్మెంట్ పిఎఫ్‌లో ఉన్న తప్పులను సరిచేసి డెత్, రిటైర్మెంట్ క్లైమ్‌లు అప్లై చేసిన కార్మికులకు న్యాయం చేయాలని ఐఎఫ్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ డెత్ క్రైమ్, జెఎన్ డిక్లరేషన్ అన్నింటిని పరిష్కరిస్తారని, పీఎఫ్‌లో తప్పులెలా సరి చేయాలో పిఎఫ్ చూసే గుమస్తాలకు సూచన, సలహాలు ఇవ్వడం జరిగిందని పిఎఫ్ ఇన్ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. బీడీ యాజమాన్యం తరపున చిన్న శ్రీను, నరసింహులు, మేనేజర్ ఈశ్వర్, సురేష్ పాల్గొన్నారు.



పీఎఫ్ అధికారులతో ఐఎఫ్‌టియు నాయకులు

# నకిలీ విత్తనాల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలి

**ఉప్పునుంతల, మే 27 ప్రభాతవార్త :** నకిలీ విత్తనాల అమ్మకాలపై రైతులు తగిన అవగాహన కలిగి ఉండాలని వెల్టూరు సెక్టార్ విస్తీర్ణ అధికారి భరత్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పండించే పంటల విషయంలో నకిలీ విత్తనాలపై రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రైతులు సాగు చేసే పంటలు పత్తి, మొక్కజొన్న పలు రకాల విత్తనాలు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొనుగోలు, సమయం డీలర్లు సంతకం చేసింది. ఒరిజినల్ రసీదును తీసుకొని పంటకాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని ఆయన కోరారు. విత్తన కంపెనీ తయారు చేసిన తేదీ ముగింపు తేదీని గమనించాలన్నారు. విత్తనాలను లూజుగా కొనుగోలు చేయరాదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మాజీ సర్పంచ్ గున్నమోని లింగమయ్య యాదవ్, శ్రీశైలం, జంగిరెడ్డి, బంగారయ్య, గుద్దటి బాలరాజు, జంగయ్య, బుచ్చులు, కృష్ణయ్య, బాలస్వామి, సైదులు, లాలు, అలీ, వసంత, జయమ్మ, శేఖర్‌రెడ్డి, సయ్యద్, శ్రీను, బన్నీ పాల్గొన్నారు.



వెల్టూరులో రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల విస్తీర్ణ అధికారి భరత్‌కుమార్

# చర్చలను వాయిదా వేయడం సరికాదు

**చిన్నచింతకుంట, మే 27 ప్రభాతవార్త :** బీడీ కార్మికుల కూలీ పెంపు చర్చలు కార్మిక సంఘాలతో సంప్రదించకుండానే వాయిదా వేయడం సరైన పద్ధతి కాదని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర సహాయ కార్యదర్శి జెఎన్ దేవదానం, యాజమాన్యాల వైఖరిని తీవ్రంగా ఖండించారు. సోమవారం మండల కేంద్రంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు పి. అరుణ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కోళ్ళ వెంకటన్న, జిల్లా సహాయ కార్యదర్శి చంద్రన్నలతో కలిసి ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగో నెల ఒకటో తారీఖు నుంచి కొత్త వేతనాలు అమలు చేయాల్సిన యాజమాన్యం కార్మిక సంఘాలు నోటీసిచ్చి రెండునెలలు గడిచిపోతున్నా ఇప్పటికే నాలుగుసార్లు చర్చలు జరిగిన బీడీ యాజమాన్యం చట్టం ప్రకారం వేతనాలు అమలు చేయడం కోసం ముందుకు రాకపోవడం శోచనీయం అన్నారు. నిజామాబాద్‌లో మరోసారి చర్చలు జరిపి కొత్త వేతనం పెంచి మొత్తం రూ. 250లు ఇస్తుంటే మన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఫ్యాక్టరీ యాజమాన్యాలు రూ. 207 అమలు చేసి కార్మిక వర్గానికి నష్టం చేస్తున్నారు. తక్షణమే కార్మిక సంఘాలతో చర్చలు జరిపి బీడీ కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో కార్మిక వర్గం సమ్మెకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

# కందుకూరి వీరేశలింగం పంతులుకు ఘన నివాళులు..

**జడ్చర్ల, మే 27 ప్రభాతవార్త :** జడ్చర్ల పట్టణంలో సంస్కార భారతి ఆధ్వర్యంలో సోమవారం కందుకూరి వీరేశలింగం వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి, గోపాల్‌గౌడ్, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ మహిళలు పాల్గొన్నారు.




వీరేశలింగం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

# కర్ణాటక మంత్రి బోసురాజును కలిసిన గద్వాల కాంగ్రెస్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి మే 27 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి బోసు రాజును గద్వాల కాంగ్రెస్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి సోమవారం సాయంత్రం రాయచూర్‌లో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి కర్ణాటక రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి వర్యులు బోసిరాజ్ కాలుకి సర్జరీ జరిగిన విషయం తెలుసుకుని వారి నివాసంకి వెళ్లి ఆయనను కలిసి పలకరించి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు.

# ధ్వజస్తంభ పునఃప్రతిష్టకు కృషి..!!

**-మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్..**





కూలిపోయిన ధ్వజస్తంభాన్ని పరిశీలస్తున్న మున్సిపల్ చైర్మన్

**భూత్పూర్,మే 27,ప్రభాతవార్త :** ఆదివారం సాయంత్రం భూత్పూర్‌లో వీచిన బలమైన ఈదురుగాలులు,ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి భూత్పూర్ పట్టణ కేంద్రంలో కొలువుదీరిన మునిరంగస్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్న ధ్వజస్తంభం విరిగి పడడం బాధాకరమని,వీలైనంత త్వరలో ధ్వజస్తంభ పునఃప్రతిష్టాపన గావించి ఆలయానికి పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు తన వంతు కృషిచేస్తానని భూత్పూర్ మున్సిపల్ చైర్మన్,ఆలయ కమిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్ స్పష్టం చేశారు.సోమవారం ఉదయం ఆలయాన్ని సందర్శించిన ఆయన ధ్వజస్తంభం కూలిపోయిన దృశ్యాల్ని పరిశీలించారు.చైర్మన్ వెంట బీఆర్ఎస్ నాయకులు గడ్డం రాములు, గడ్డం యాదయ్య,గడ్డం ప్రేమ్‌కుమార్, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్,సత్తూర్ తిరుపతయ్యగౌడ్,సత్తూర్ కృష్ణయ్యగౌడ్,సత్తూర్ వెంకటేష్‌గౌడ్,మాల విఠల్‌దాస్ వెంకటేష్,గడ్డం శేఖర్ తదితరులు ఉన్నారు.

# గెండె నొప్పితో హెడ్ కానిస్టేబుల్ మృతి



నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి మే 27 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణం మూడో వార్డుకు చెందిన ఆనంద్ సాగర్ అనే హెడ్ కానిస్టేబుల్ ఆకస్మికంగా గుండె నొప్పితో మృతి చెందారు పట్టణాధ్యక్షుడు చీర్ల చందర్ ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి సోమవారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి భరోసాగా ఉంటానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో పట్టణం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై ఆవు మృతి

**చిన్నచింతకుంట, మే 27 ప్రభాతవార్త :** ఉమ్మడి మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో సోమవారం విద్యుత్ షాక్‌కు గురై ఆవు మృతి చెందింది. ఆదివారం సాయంత్రం గాలివానకు గ్రామానికి చెందిన నీలమ్మ పొలంలో 11 కెవి విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. యధావిధిగా సోమవారం పశువులు మేతకు నీలమ్మ పొలంకు వెళ్లగా అక్కడ తెగిపడ్డ విద్యుత్ తీగలకు తగిలి బట్టు భోజరాజుకు చెందిన ఆవు మృతి చెందింది. దీని విలువ సుమారు రూ. 70 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. విద్యుత్ షాక్ కారణంగా ఆవును కోల్పోయారని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు ఆవేదనతో తెలిపాడు.



## ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి



జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి మే 27 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నంది హిల్స్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర సమరయోధుడు ఆ మహనీయుని వర్ధంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం నెహ్రూ వనపర్తి పట్టణంలో ఉండే రాజరామేశ్వరరావు బంగ్లను రాజుల అధీనం నుండి విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని రాజా బంగ్లాను 1959 అక్టోబర్ 11న మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ వనపర్తి విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. 1929 లో కాంగ్రెస్ అధ్యక్షునిగా నెహ్రూ బ్రిటిష్ రాజ్ నుండి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పిలుపునిచ్చారు. నెహ్రూ, కాంగ్రెస్ 1930 లో భారత రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయించారు 1937 లో పావిన్షియల్ ఎన్నికల్లో లౌకిక దేశ రాజ్యం యొక్క ఆలోచనను ప్రోత్సహించారు కాంగ్రెస్ ఎన్నికలను కైవసం చేసుకోవడానికి, అనేక ప్రావిన్సులలో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చాడు 1946 లో దేశ ప్రధానమంత్రి అయి17 ఏళ్ల పాటు ఆపదవిలో కొనసాగారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త మున్సిపల్ వైస్ చెర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## తమ భూమి తమకే ఇప్పించాలంటూ జిల్లా కలెక్టర్‌కు రైతుల వినతి



జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బాధిత రైతులు

**ఇటిక్యాల, మే 27 ప్రభాతవార్త :** ఇటిక్యాల మండల పరిధిలోని సాసనూల్ గ్రామంలో తమ పట్టా భూములు తమకు తెలియకుండా 5.10 గుంటల భూమి అన్యాక్రాంతం అయిందని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్‌కు బాధిత రైతులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో తాము గత 80 సంవత్సరాల క్రితం నుంచి సర్వే నంబర్ 200లోని 5 ఎకరాల 10 గుంటల భూమిలో తాము తమ వారసులమే సాగులో ఉన్నామని, కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లాకు చెందిన వెంకటేశ్వర్‌రెడ్డి, తమకు చెందిన 5.10 గుంటల భూమిని మాకు తెలియకుండా అలాగే పట్టాదారులమైన మాకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భూమిని అక్రమంగా వారు ఖాతా మార్పు చేసుకోవడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మాకు అన్యాయం జరిగిందని అధికారుల విచారణ చేపట్టి తమ భూమిని ఇతరులపై ఖాతా మార్పు చేసుకున్న భూమిపై విచారణ చేపట్టి మా భూమి మాకు రికార్డు ద్వారా ఇప్పించాలంటూ జోగులాంబ జిల్లా కలెక్టర్‌కు సాసనూల గ్రామానికి చెందిన బాధిత రైతులు వినతి పత్రం ఇచ్చారు.

## జింకలపల్లి క్రీడాకారులకు ప్రోత్సాహం



జింకలపల్లి యువతకు క్రికెట్ ఆట వస్తువులను పంపిణీ చేసిన కృష్ణ చైతన్యరెడ్డి

**ఇటిక్యాల, మే27ప్రభాతవార్త:** మండల పరిధిలోని జింకలపల్లి గ్రామంలోని క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని క్రీడా రంగంలో రాణించాలని కృష్ణ చైతన్యరెడ్డి యువకులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని జింకలపల్లి గ్రామంలో గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు కనుమరుగవుతున్న నేపథ్యంలో క్రీడలను ప్రోత్సహిస్తూ యువకులకు సహాయ సహకారాలు అందించేందుకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎం. భాస్కర్‌రెడ్డి కుమారుడు ఎం. కృష్ణచైతన్య రెడ్డి తన సొంత ఖర్చులతో యువతకు క్రికెట్ ఆట వస్తువులను కొనుగోలు చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత భాస్కర్‌రెడ్డి, యువతబీచుపల్లి మద్దిలేటి, రవి, కిట్టు, నాగమద్దిలేటి పాల్గొన్నారు.

### గంగపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ, మే 27 ప్రభాతవార్త:** వెల్దండ మండలం చెర్కూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గడియరాములు కుటుంబాన్ని గంగపుత్ర యువసేన ఆధ్వర్యంలో సోమవారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి రూ.37,500ల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి గంగపుత్ర యువజన సంఘంఆధ్వర్యంలో అండగాఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మైసయ్య, మల్లయ్య, శ్రీను, ఆంజనేయులు, సందీప్, రమేష్, బాలస్వామి, గంగరాజు, కృష్ణయ్య, శివ, ప్రసాద్, నర్సింహ్మ, శశికాంత్ ఉన్నారు.

## ఘనంగా శ్రీశ్రీ ఉలిగమ్మ, పరశురాముల దేవర సంబరాలు

**అయిజ మే27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దేవబండ గ్రామంలో వేలసిన శ్రీశ్రీఉలిగమ్మ, పరశురాముల దేవర సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఇందులో భాగంగా సోమవారం అమ్మవారి పాశంకాగు ,అగ్నిగుండం కార్యక్రమం పూజారి వెంకటేష్, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా పూజారి ఇంటి నుండి దేవాలయం వరకు గ్రామ పురవీధుల గుండ అమ్మవారి పాశంకాగు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఊరేగించారు సంబరాలలో గ్రామస్తులు దేవాలయ కమిటీ సభ్యులు మండల పరిసరాల ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మే27 ప్రభాతవార్త:** వర్షాకాలం సమీపించిన నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్యంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో ఎంపీడీఓలు, ఏపీఓలతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ టర్న్ అవుట్ పురిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికారులు ఉదయం 8 గంటలోపు క్షేత్ర స్థాయికి వెళ్లి పనులను పరిశీలన చేయాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బంది అందరూ సమన్వయం తో పని చేయాలని తెలిపారు. పెండింగ్ లోఉన్న నరేగా పనులతో పాటు, అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాలకు సంబంధించి జాబితా తయారు చేసి డీఆర్డీఓకు సమర్పించాలని సూచించారు. ప్రతి ఎంపీడీఓల, ఎంపీఓలు వారంలో ఐదు గ్రామ పంచాయతీలను సందర్శించి అక్కడ అన్ని రకాల రికార్డులు సరిగా ఉన్నాయో లేదో పరిశీలన చేయాలని సూచించారు. అనంతరం ఇన్స్పెక్టర్ రిపోర్ట్ సమర్పించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లా డుతూ ఇప్పటికే నిర్మాణం పూర్తి అయిన సెగ్రిగేషన్ షెడ్‌లను ఉపయో గంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాల్లో పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకో వాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి యావరేజ్ వేజ్ రేట్, లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో ఇంచార్జి డిఆర్డిఓ నాగేంద్రం, జడ్పి సీఈఓ యాదయ్య, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు హాజరయ్యారు.

# విత్తన కొనుగోలుపై అవగాహన

**నకిలీ విత్తనాలు, అధిక ధరలకు విత్తనాలను విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటాం : సహాయ సంచాలకులు రమేష్‌బాబు**



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే27 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మండలంలోని విత్తన ఎరువులు మరియు పురుగుల మందుల డీలర్లు అందరికి నాగర్‌కర్నూల్ డివిజన్ సహాయ సంచాలకులు రమేష్‌బాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి నర్మద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సహాయ సంచాలకులు రమేష్‌బాబు మాట్లాడుతూ పత్తి విత్తనాలు విక్రయించాల్సిన సమయంలో పాటించాల్సిన నిబంధనలు, ఎలాంటి నకిలీ విత్తనాలు విక్రయించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విత్తన డీలర్లు రైతులకు విత్తనాలు విక్రయించినప్పుడు వారికి రసీదులను, ప్రభుత్వ ధరలకు మాత్రమే విక్రయించాలన్నారు. విత్తనాల అమ్మకాల యొక్క పూర్తి వివరాలను ప్రతి రోజు సేల్స్ రిజిస్టర్‌లో రికార్డు చేయాలన్నారు. అమ్మకాల్లో అవకతవకలు ఏమైనా చేసిన, నకిలీ విత్తనాలు విక్రయించిన, అధిక ధరలకు విత్తనాలను విక్రయించిన ఖచ్చితంగా శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ శాఖ నుంచి లైసెన్స్ పొందినటువంటి డీలర్ దగ్గర నుంచి మాత్రమే విత్తనాలను రైతులు కొనుగోలు చేయాలని, ఖచ్చితంగా రసీదులను పొందాలని, అదే విధంగా వారి పంట కాలం ముగిసే వరకు విత్తనాలు కొనుగోలు చేసిన రసీదులను, ఖాళీ సంచులను భద్రపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, లైసెన్స్ కలిగిన డీలర్లు తదితరులు ఉన్నారు.

# విత్తనాల ఎంపికలో రైతులకు అవగాహన సదస్సు



పర్వతాపూర్‌లో రైతులకు సూచనలు అందజేస్తున్న వ్యవసాయ అధికారి మల్లయ్య

**ఖిల్లా ఘనపురం, మే 27 ప్రభాతవార్త:** విత్తనాల ఎంపిక చేయడంలో మండల వ్యవసాయ అధికారి మల్లయ్యతో పాటు ఏఈఓలు ఏడు క్లస్టర్ల పరిధిలో రైతులకు విత్తనాలు ఎంపికపై సూచనలు అవగాహన సదస్సు సోమవారం ఏర్పాటు చేశారు ఏఓ మల్లయ్య పర్వతాపూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతులకు పలు సూచనలు చేవారు వర్షాకాలం ప్రారంభమవుతుందని వ్యవసాయానికి సంబంధించి విత్తనాలు ఎరువులను పిచికారి చేసే మందులను ఆయా గ్రామాలకు చెందిన వ్యవసాయ అధికారుల సూచన మేరకు కొనుగోలు చేయాలని సూచించారు రైతులు విత్తనాలను ఎరువులను కొనుగోలు చేసినప్పుడు ఆయా షాపుల రసీదులు తీసుకోవాలన్నారు మండల కేంద్రంలో ఏఈఓ పాండు మామిడిమడలో బాల రాజుఅల్లమాయపల్లిలో మాధవి ఆయా గ్రామాల వ్యవసాయ అధికారులు శ్రీకాంత్ రమేష్ వంశీకృష్ణులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు



**ఉప్పునుంతల, మే 27 ప్రభాతవార్త:** రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు అంటకడితే చట్టరిత్యా కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి మంజుల, ఎస్సై లెనిన్‌గౌడ్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని పలు విత్తన కేంద్రాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు రైతులు వివిధ రకాల పంటలను చేసుకోవడానికి విత్తనాలను కొనుగోలు చేసే సందర్భంలో రైతులకు నకిలీ విత్తనాలను అంటగట్టే ప్రమాదం ఉందని వారన్నారు. మండల కేంద్రంలోని రైతు ఆగ్రో కేంద్రం రామకృష్ణ ట్రేడర్స్ తదితర విత్తన కేంద్రాలను వాటిలో నిల్వ ఉంచిన విత్తనాలను ఎరువులు, మందులను తనిఖీ చేశారు. రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని వారు సూచించారు. రైతులు నకిలీ విత్తనాలు, మందులు, ఎరువులు తదితర వాటిపై మోసపోయినట్లు గ్రహిస్తే తగిన ఆధారాలతో తమకు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. విత్తనాలు మందులు కొనే ముందు డీలర్ల వద్ద ఒరిజినల్ రసీదులను తీసుకుని పంట పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని వారు సూచించారు. రైతులకు లూజుగా ఎరువులు గాని, విత్తనాలను గాని అమ్మరాదని విత్తన డీలర్లను వారు కోరారు. రైతుల కొనుగోలు చేసిన విత్తనాలపై ఎలాంటి అనుమానాలు ఉన్న తక్షణమే తమ సమీపంలోని వ్యవసాయ విస్తీర్ణ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఏఓ సూచించారు. ఇప్పటికే ఆయా గ్రామాల ఏఈఓలు రైతులకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పోలీసు వ్యవసాయ శాఖ సంయుక్తంగా నకిలీ విత్తనాలు బెడదను అరికట్టేందుకు కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# మత ఉన్మాదాన్ని ఓడించండి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్
- సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభం




మాట్లాడుతున్న నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే27 ప్రభాతవార్త:** సిఐటియు జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను సిపిఎం సీనియర్ నాయకులు ఆర్. రాంరెడ్డి ప్రారంభించి ప్రసంగిస్తూ దేశంలో మతోన్మాదం విశృంకలంగా పాలక వర్గాలే పెంచి పోషిస్తున్నాయని, దానికి ప్రత్యామ్నయం భావజాల రంగంలో విస్తృత పోరాటం జరపాలని, సైద్ధాంతిక అంశాలను పార్టీ సభ్యులు, కార్యకర్తలు అధ్యయనం చేయాలని, మెజార్టీ మతోన్మాదమైన మైనార్టీ మతోన్మాదమైన రెండు ప్రమాదమేనని ఆయన శ్రేణులకు తెలిపారు. అనంతరం మతము ఉన్మాదం అనే అంశంపై సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు బండారు రవి కుమార్ క్లాస్ భోదిస్తూ నేడు దేశంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మతమే ప్రధాన అజెండాగా ముందుకు వచ్చిందని, స్వయానా ప్రధాని నరేంద్ర మోడీ అనేక అంశాలను ప్రస్తావించి మత ఉన్మాదంలోకి ప్రజలు లాగారని, ఆధిపత్య భావజాలమే కొనసాగాలి అనే పద్ధతుల్లో ఆయన ప్రసంగాలు ఉన్నాయని, మైనార్టీ ప్రజలను ద్వితీయ పౌరులుగా ఉండాలని స్వయాన ప్రధానే మాట్లాడడము హాస్యాస్పదమన్నారు. రెండో వైపున అభివృద్ధి పైన చర్చ కాకుండా అబద్ధాలపైనే చర్చ జరిగే రకంగా పాలక వర్గమైన బిజెపి వ్యవహరించిందని దేశానికి కావాల్సింది మానవత్వమే కానీ, మతతత్వమే కాని మతానికి, మతతత్వానికి అనేక ఉదాహరణలు ఇచ్చారు. ప్రజలు ప్రజాతంత్ర వాదులు అభ్యుదయవాదులు మత ఉన్మాదానికి వ్యతిరేకంగా సాంస్కృతిక, రాజకీయ రంగాల్లో ప్రత్యామ్నయ భావజాల ప్రచారం చేపట్టాలని ఆయన కోరారు. అనంతరం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు టి. సాగర్ రెండవ క్లాసు పార్టీ కార్యక్రమం అనే అంశాన్ని బోధిస్తూ దేశంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్పోరేట్ శక్తులకు వ్యతిరేకంగా విస్తృత పోరాటాలు చేపట్టాలని ఆయన శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రాములు మాట్లాడుతూ పార్టీ సభ్యులు, నాయకులు చైతన్యవంతంగా అధ్యయనం చేస్తూ ప్రజా పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా నాయకులు నల్లవెల్లి కురుమూర్తి, వి.పద్మ, చంద్రకాంత్, రాజ్‌కుమార్, వేణు, జగన్‌మోహన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే27 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో1989-90లో 10వ తరగతి చదువుకున్న పూర్తి చేసుకున్న 110 మంది పూర్వ విద్యార్థులు ఒకే వేధికపైకి చేరుకొని దాదాపుగా 34 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు ఒకరినొకరు అప్యాయంగా పలుకరించుకున్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సుఖజీవన్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశానికిముఖ్యఅతిథిగా ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు భగవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంత ఉన్నత స్థాయిలో ఉన్న క్రమశిక్షణతో మెలుగుతూ సమాజాభివృద్ధిలో పాలు పంచుకోవడం సంతోషకరమన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి విచ్చేసిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

● మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే27 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పాఠశాల ప్రారంభంలో పూర్తిచేయాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి ఆదేశించారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో పలు పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటి ద్వారా కొనసాగుతున్న పనులను పర్యవేక్షించారు. జూన్ 10 వరకు పనులు పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా పట్టణంలోని మౌలాలి గుట్ట వద్ద డంపింగ్ యార్డును పరిశీలించారు. పట్టణంలోని వన్‌టౌన్ జంక్షన్ వద్ద ఈఈ, డిప్యూటీ ఈఈతో కలిసి ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కమిషనర్ పరిశీలించారు. ఎలాంటి సాంకేతిక లోపం లేకుండానిరంతరం దిశా వ్యవస్థ పని చేసేలా చూడాలని సూచించారు.



ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్, అధికారులు

## ఎక్సైజ్ సీఐ ఆధ్వర్యంలో దాడులు

◆ ముగ్గురిపై కేసు నమోదు ◆ ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి



ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడ్డ రాత్లావత్ భాస్కర్

**కల్వకుర్తి, మే27 ప్రభాతవార్త:** కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించినట్లు సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తి మండలం తర్నికల్ నుంచి కల్వకుర్తి రోడ్డులో రూట్ వాచ్ చేస్తుండగా తర్నికల్ తండాకు చెందిన రాత్లావత్ భాస్కర్ ద్విచక్ర వాహనంపై 4 లీటర్ల నాటుసారా తరలిస్తు పట్టుబడినట్లు సీఐ పేర్కొన్నారు. వాహనాన్ని సీజ్ చేసి స్వాధీన పర్చుకొని భాస్కర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా మహబూబ్‌నగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం, కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ బృందం సభ్యులు రెవెన్యూ డివిజన్ పరిధిలోని చారకొండ మండల కేంద్రంలో దాడులు నిర్వహించగా 60 లీటర్ల నాటుసారా, 200 లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శారద, కల్వకుర్తి సీఐ వెంకట్‌రెడ్డి, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### పిడుగుపాటుతో మృతి చెందిన

## రైతు కుటుంబానికి ఆర్థిక సాయం



మృతి చెందిన రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 27 ప్రభాతవార్త:** తిమ్మాజిపేట మండలం మారేపల్లి గ్రామానికి చెందిన రైతు కుమ్మరి వెంకటయ్య ఆదివారం పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. సోమవారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షం కురియడంతో ఆస్తి నష్టం వాటిల్లిందని, పిడుగు పాటుకు గురై మృతి చెందిన రైతు కుమ్మరి వెంకటయ్య కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలన్నారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించి మనోధైర్యం అందించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి మహిళ దుర్మరణం



బోల్తా పడిన ట్రాక్టర్



చెందిన మహిళ

**మహ్మదాబాద్, మే 27 ప్రభాతవార్త:** ట్రాక్టర్ బోల్తా పడి మహిళ మృతి చెందిన ఘటన మహ్మదాబాద్ మండల పరిధిలోని ముకర్లబాద్ శివారులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం 8 గం.ల సమయంలో అనుముని శ్రీను అనే వ్యక్తి మంగంపేట నుండి ట్రాక్టర్ తీసుకుని ముకర్లబాద్ వైపు వస్తుండగా మార్గమధ్యలో అంజిలమ్మ, కృష్ణవేణి, ఆమె ఇద్దరు మనవరాళ్ళ నడుచుకుంటూ వస్తుండగా వారిని శ్రీను ట్రాక్టర్‌పై ఎక్కించుకుని కొద్ది దూరం రాగానే మార్గ మధ్యలో శ్రీను తన ట్రాక్టర్‌ను అతివేగంగా, జాగ్రత్తగా నడపడం వలన ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న పొలంలో బోల్తా పడగా అంజిలమ్మను అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మిగతా వారికి గాయాలయ్యాయి. మృతురాలి కొడుకు మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహ్మదాబాద్ ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, మే27 ప్రభాతవార్త:** వెల్దండ మండలం కంటోనిపల్లి గ్రామానికి చెందిన కేశమోని మల్లేష్‌గౌడ్ ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి 2002-03లో వెల్దండ జెడ్పీహెచ్ఎస్‌లో మల్లేష్‌గౌడ్‌తో కలిసి చదువుకున్న ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు రూ.32వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో తోట లక్ష్మి, సైదమ్మ, లక్ష్మణస్వామి, అమర్‌నాథ్‌యాదవ్, ఖాజా, శ్రీశైలంగౌడ్, మధు, దినేష్, వెంకటేష్, రాజు, నాగరాజు తదితరులు ఉన్నారు. అదే విధంగా గౌడ కులస్థుల ఆధ్వర్యంలో మల్లేష్ కుటుంబానికి రూ.17,500ల ఆర్థిక సహాయం అందించారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధం

**అలంపూర్ మే27 ప్రభాతవార్త:** ఉండవల్లి మండల కేంద్రంలో సోమవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది .రైతులు రాముడు ,శ్రీరాముడు కి చెందిన పశుగ్రాసానికి సంబంధించిన గడ్డివాములు అగ్నికి దగ్ధమయ్యాయి .విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజేయుడు బాధిత రైతుల కుటుంబాలను పరామర్శించి గడ్డివాములు కాలిపోయిన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు అక్కడున్న స్థానిక రైతులను అడిగి తెలుసుకొని వారికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం నుంచి సహాయం చేయడానికి కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు ఎమ్మెల్యే వెంట నాయకులు దామోదర్ రెడ్డి, ఎంపీటీసీలు సుంకన్న, రాజశేఖర్, జనార్దన్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌శీను, గొల్ల రాముడు, శంకర్ నాయుడు, గొల్ల పెద్ద మదిలేటి, శీను, చిన్న మదిలేటి, సాకలి చిన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ



తనిఖీలు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారి

**బిజినపల్లి, మే 27 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను సోమవారం వ్యవసాయ అధికారి నీతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అడిషనల్ ఆగ్రో రైతు సేవా కేంద్రం తనిఖీ చేయగా వరి ఆర్ఎన్ఆర్ 15048, 320 పాకెట్స్, మొక్కజొన్న క్యాప్షన్ 5252, 150 పాకెట్స్ సుమారుగా ఆరు లక్షల రూపాయల అమ్మకాలను నిలిపివేశారు. డీలరు సోర్స్ సర్టిఫికెట్ సబ్మిట్ చేయని కారణంగా అమ్మకాలు నిలిపి వేసినట్లు వ్యవసాయ అధికారి వెల్లడించారు. అమ్మకాలు నిలిపివేస్తూ డీలర్ మహేశ్వరరెడ్డికి నోటీసులు జారీ చేశారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపి అభ్యర్థి

**తెల్కపల్లి, మే 27 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పిడుగుపాటుకు మృతి చెందిన డి. లక్ష్మణ్ (12) కుటుంబాన్ని ప్రజా ప్రతినిధులు, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కె. రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి మల్లురవి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక సహాయాలను వచ్చే విధంగా కృషి చేస్తామని వారన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మామిళ్లపల్లి యాదయ్య, ఎంపిటిసి విజయలక్ష్మి, ప్రకాష్, బాలగౌడ్ తదితరులు ఉన్నారు.

## హత్య ఘటనపై డీజీపికి ఫిర్యాదు



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**చిన్నంబావి, మే 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన బొడ్డు శ్రీధర్‌రెడ్డి హత్య విషయంపై ఎలాంటి పురోగతి లేదని హత్య జరిగి 5 రోజులు అవుతున్న ఇప్పటి వరకు కూడా పోలీసులు నిందితులు ఎవరో గుర్తించకపోవడం ఎంత నిర్లక్ష్యమో స్థానిక పోలీసుల పనితీరుపై అనుమానం వస్తోందని ఎవరిని అరెస్టు చేయకుండా, నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారని స్థానిక పోలీస్ యంత్రాంగం మీద నాకు నమ్మకం లేదని రాష్ట్ర డిజిపికి సోమవారం శ్రీధర్‌రెడ్డి తండ్రి రామ్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. అనుమానం ఉన్న వ్యక్తులను కూడా ఇప్పటివరకు ఎలాంటి విచారణ చేయలేదని అరెస్టు సైతం చేయలేదని స్థానిక పోలీస్ వ్యవస్థ మీద నమ్మకం లేదని అన్నారు. డిజిపిని కలిసి వినతి పత్రం ఇచ్చిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్‌రావు, మృతుడు శ్రీధర్‌రెడ్డి హత్య కేసులో పూర్తి విచారణ చేయించి దోషులను శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఎంపిపి సోమేశ్వరమ్మ, జడ్పీటిసి సభ్యురాలు కేసిరెడ్డి వెంకటరమణమ్మ, చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు గోవిందు శ్రీధర్‌రెడ్డి, మద్దిలేటి, రామస్వామి, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులకు పరామర్శ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 27 ప్రభాతవార్త:** అకాల వర్షాల కారణంగా మృతి చెందిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, ప్రభుత్వ పరంగా వారికి నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, కాంగ్రెస్ మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవి అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రిలో మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, డాక్టర్ మల్లురవి మాట్లాడుతూ తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న డైరీ షెడ్డు కూలి ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కూతురు, ఇద్దరు అడ్డా కూలీలు అక్కడికక్కడే మృతి చెందడం, తెల్కపల్లి మండలం లో 13 సంవత్సరాల బాలుడు పిడుగుపాటుకు గురై మృతి చెంద డంతో మృతులు కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇలాంటి అకాల విపత్తులు జరగడం చాలా బాధకరమ ని, ప్రభుత్వ పరంగా రావాల్సిన ఆర్థిక సహాయాన్ని వీలైనంత త్వరగా మృతుల కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం చెల్లించే విధంగా జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, వారం, పది రోజుల్లో బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా నష్ట పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా వివిధ గ్రామాల్లో అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న ఇండ్ల బాధితులను పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామ ని భరోసా కల్పించారు. అంతకు ముందు ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి ప్రభుత్వాసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందజేశారు. కార ్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

## ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**గద్వాల ప్రతినిధి మే27 ప్రభాతవార్త :** సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 12 మంది భాధితుల నుంచి ఎస్పీరితి రాజు ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుల పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టాలని, విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోని , నివేదికను అందజే యాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులలో భార్య భర్తల గొడవ కు సంబంధించి -01 ఫిర్యాదు. భూ వివా దాలు, గొడవలకు సంబంధించి -04 ప్లాట్ కబ్జాకు సంబంధించి - 03 పైపు లైన్ ధ్వంసం కు సంబంధించి -01 మినుములు కొనుగోలు చేసిన వ్యక్తి డబ్బులు ఇవ్వడం లేదని - 01 ఇతర అంశాలకు సంబంధించి - 02 ఫిర్యాదులు వచ్చాయి.

## విద్యుత్ షాక్‌కు గురై ఆవు మృతి

**చిన్నచింతకుంట, మే 27 ప్రభాతవార్త :** ఉమ్మడి మండలం లోని తిరుమలాపూర్ గ్రామంలో సోమవా రం విద్యుత్ షాక్‌కు గురై ఆవు మృతి చెందింది. ఆదివారం సాయంత్రం గాలివాన కు గ్రామానికి చెందిన నీలమ్మ పొలంలో 11 కెవి విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. యధావిధిగా సోమవారం పశువులు మేతకు నీలమ్మ పొలంకు వెళ్లగా అక్కడ తెగిపడ్డ విద్యుత్ తీగలకు తగిలి బట్టు భోజరాజుకు చెందిన ఆవు మృతి చెందింది. దీని విలువ సుమారు రూ. 70 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. విద్యుత్ షాక్ కారణంగా ఆవును కోల్పోయారని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు ఆవేదనతో తెలిపాడు.

# పంట సాగులో విత్తన ఎంపిక చాలా కీలకం

### ●మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్



చెన్నారంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల ఏవో అనిల్‌కుమార్

**రేవల్లి, మే 27 ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో రైతు వేదిక లలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ పంట సాగులో విత్తన ఎంపిక చాలా కీలకమైంది. ఎందుకంటే అధిక దిగుబడి సాధించాలంటే మంచి రకం, యాజమాన్య పద్ధతులతో పాటు నాణ్యమైన విత్తనం ఎంతో అవసరం విత్తనం నాసిరకంగా ఉంటే మనం పెట్టిన పెట్టుబడి కూడా తిరిగిరాని పరిస్థితి అందువల్ల అధికదిగుబడిలకు నాణ్యమైనవిత్తనం కీలకమైన పెట్టుబడి. అధిక జన్యుస్వచ్ఛత, భౌతిక స్వచ్ఛత, మొలక శాతం, మొలక సామర్థ్యం నిర్దేశించిన తేమ శాతం ఆరోగ్యకరమైన విత్తనాన్ని నాణ్యమైన విత్తనంగా పరిగణిస్తాము. విత్తనాన్ని వ్యవసాయ శాఖ అనుమతి పొందిన అధీకృత డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలి. తప్పనిసరిగా రసీదు తీసుకోవాలి. అలానే విత్తన సంచులపై లేబుల్ నిర్ధారణ పట్టిక, బ్యాచ్, లాట్ సంఖ్యలు , ధర, విత్తనం గడువు తేదికంపెనీ హలోగ్రాములు ఉన్నాయో లేదా గమనించాలి. విత్తన ప్యాకెట్స్ పంట రకం యొక్క సమాచారం. నాణ్యత ప్రమాణాలను సరిచూసుకోవాలి. విత్తనం సంచి సీలు సరిగా ఉందో లేదో గమనించాలి. **రైతులు తెలుసుకోవాల్సిన విషయాలు:** మీరు కొనే విత్తనాలకి సంబంధించి బిల్ రసీదు తీసుకోవాలి. మీ గ్రామంలో కానీ మీ మండలంలో కానీ , మీ జిల్లాలో కానీ అధీకృత లైసెన్స్ విత్తన డీలర్ దగ్గర మాత్రమే తీసుకోవాలి. పంట యొక్క దిగుబడి వచ్చే వరకు పంటకాలం అయిపోయే వరకు బిల్ రసీదు రైతు దగ్గర నే భద్రపరుచుకోవాలలి. తీసుకున్న బిల్ రసీదు మీద విత్తన కంపెనీపేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్ రేటు ఉండాలి. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసిన తేదదీ చూసుకోవాలి. గ్రామాలలో తక్కువ ధరకు ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు మీమండల వ్యవసాయ అధికారికి చెప్పండి. పక్క జిల్లా నుండి పక్క రాష్ట్రల నుండి త తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు, లూస్ విత్తనాలు అమ్మినచో మాకు ఫోన్‌లో సంప్రదించండి. దయచేసి తొందరపడి అధీకృత లైసెన్స్ డీలర్ దగ్గర కాకుండా ఇతరుల దగ్గర విత్తనాలు తీసుకుని ఇబ్బంది పడకూడదని తెలపడం జరిగింది. జీలుగ సాగు లాభాలుఎరువులను ఎక్కువ మొత్తంలో వేయుట వలన భూసారం రోజు రోజుకి తగ్గుతూ వస్తుంది. జనుము, జిలుగ, పిల్లిపెసరలను వాడి భూసారం పెంపోందించవచ్చు. దీనిలో జీలుగ ముఖ్యం జీలుగ సాగు కి 12-15 కెజి విత్తనం అవసరం. విత్తన 25-30 రోజుకి పూతదశక్తి వచ్చును. 30-40 రోజులోపు కలియదున్నలి. తర్వాత 100 కెజి చేసినచో త్వరగా వెళ్లను. చాలా మంది రైతులు తమ వరి పొలాలలో చేళ్లు, కోసిన తర్వాత వరి కొయ్యలను కాలుస్తున్నారు. దీని వలన పొలానికి ఎటువంటి లాభం లేకపోగా నష్టమే ఎక్కువగా ఉంటుంది. వరి కొయ్యలను నేలలోనే కుళ్లింది. చేయడం వలన నేల సారం పెరిగి, పొలం మంచి సారవంతంగా తయారవుతుంది. అదే విధంగా పొలాలు కాలిగా ఉన్న రైతులు ఒకసారి ఈ ఎండలకు దున్ని ఉంచడం వలన నెలలో ఉండే కాండం తొలుచు పురుగు మోగి పురుగు ఇతర కీటకాల గుడ్లు కోశాస్త దశలు నశించి పంటకు హాని చేయకుండా ఉంటాయి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.అనిల్ కుమూర్, వ్యవసాయ విస్తరణఅధికారి యంఎ ఫెరోజ్, రైతులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యానికి డబ్బులు చెల్లించండి

### మంత్రి జూపల్లి కృష్ణారావు



**కొల్లాపూర్, మే 27 ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తక్షణమే డబ్బులు చెల్లించాలని సంబంధిత అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. సోమవారం పెంట్లవెల్లి మండల కేంద్రంలో మల్లేశ్వరం సమీపంలో ఉన్న బ్రిడ్జిపై రైతులు ఆర బోసిన వరి ధాన్యాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. వరిధాన్యం కొనుగోలు సక్రమంగా జరుగుతుందా? లేక ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన వాటికి సంబంధించిన డబ్బులు వారికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. అలాగే కొల్లాపూర్ పట్టణంలోని మిని స్టేడియంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. స్టేడియంలో క్రీడలు ఆడుతున్న చిన్నారులతో కలిసి సరదాగా క్రీడలు ఆడారు. నేటి యువత చదువుతో పాటు క్రీడలు కూడా అవసరం అని, క్రీడలు ఆరోగ్యానికి మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని వారు విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న మంత్రి జూపల్లి

# పిఎఫ్‌లో తప్పులను సరి చేయండి

**చిన్నచింతకుంట, మే 27 ప్రభాతవార్త :** బీడీ కార్మికుల పీఎఫ్‌లో తప్పులను సరి చేయాలని తెలంగాణ ప్రాంత బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కోళ్ల వెంకటన్న పిఎఫ్ ఇన్ఫర్మేషన్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని రెడ్డి మార్క్, వస్తాద్ బీడీ మార్క్ కార్యాలంలో పీఎఫ్ నిధి ఆప్కే నికట్ కింద నారాయణపేట జిల్లా పిఎఫ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ సుందర్ రావుతోపాటు సీనియర్ సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ నరేష్, సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ సాయిలు సందర్శించారు. బీడీ కార్మికుల పీఎఫ్‌లో ఉన్న సమస్యలన్నింటిని, డెత్ రిటైర్మెంట్ క్లెయిమ్‌లు చాలా ఏళ్లనుంచి పెండింగ్‌లో ఫైళ్లను వారు పరిశీలించారు. గత రెండు సంవత్సరాలుగా జాయింట్ డిక్లరేషన్ ఇచ్చిన సెంట్రల్ గవర్నమెంట్ తప్పుడు విధానాల వల్ల సరికాక బీడీ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని, బీడీ యజమానులు సక్రమంగా నిర్వహించడం లేదని ఇదివరకు జరిగిన నిధి ఆప్కే నికేట్ కార్యక్రమాలలో ఆరోపించినప్పటికి పరిష్కారం కాలేదని ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు పి. అరుణ్‌కుమార్, జెఎన్ దేవదానం, చంద్రన్నలు పిఎఫ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్‌ను కలిసి కార్మికుల సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు. మేనేజ్మెంట్ పిఎఫ్‌లో ఉన్న తప్పులను సరిచేసి డెత్, రిటైర్మెంట్ క్లైమ్‌లు అప్లై చేసిన కార్మికులకు న్యాయం చేయాలని ఐఎఫ్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ డెత్ క్రైమ్, జెఎన్ డిక్లరేషన్ అన్నింటిని పరిష్కరిస్తారని, పీఎఫ్‌లో తప్పులెలా సరి చేయాలో పిఎఫ్ చూసే గుమస్తాలకు సూచన, సలహాలు ఇవ్వడం జరిగిందని పిఎఫ్ ఇన్ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. బీడీ యాజమాన్యం తరపున చిన్న శ్రీను, నరసింహులు, మేనేజర్ ఈశ్వర్, సురేష్ పాల్గొన్నారు.

# విత్తనాల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలి

**ఉప్పునుంతల, మే 27 ప్రభాతవార్త :** నకిలీ విత్తనాల అమ్మకాలపై రైతులు తగిన అవగాహన కలిగి ఉండాలని వెల్టూరు సెక్టార్ విస్తీర్ణ అధికారి భరత్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పండించే పంటల విషయంలో నకిలీ విత్తనాలపై రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రైతులు సాగు చేసే పంటలు పత్తి, మొక్కజొన్న పలు రకాల విత్తనాలు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొనుగోలు, సమయం డీలర్లు సంతకం చేసింది. ఒరిజినల్ రసీదును తీసుకొని పంటకాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని ఆయన కోరారు. విత్తన కంపెనీ తయారు చేసిన తేదీ ముగింపు తేదీని గమనించాలన్నారు. విత్తనాలను లూజుగా కొనుగోలు చేయరాదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మాజీ సర్పంచ్ గున్నమోని లింగమయ్య యాదవ్, శ్రీశైలం, జంగిరెడ్డి, బంగారయ్య, గుడ్డటి బాలరాజు, జంగయ్య, బుచ్చలు, కృష్ణయ్య, బాలస్వామి, సైదులు, లాలు, అలీ, వసంత, జయమ్మ, శేఖర్‌రెడ్డి, సయ్యద్, శ్రీను, బన్నీ పాల్గొన్నారు.

# అంధకారంలోనే గ్రామాలు

- నేలకూలిన వృక్షాలు, విద్యుత్ స్తంభాలు
- తాగునీటికి ఇబ్బందిపడ్డ ప్రజలు



ఈదురు గాలులకు కింద వడ్డ ట్రాన్స్‌ఫార్మర్లు

**బిజినేపల్లి, మే27 ప్రభాతవార్త:** మండలంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన బీభత్సం సృష్టించింది. వీచిన తీవ్ర గాలులకు గ్రామాలతో పాటు వ్యవసాయ పంట పొలాల్లో విద్యుత్‌స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయి గ్రామాలన్నీ దాదాపు 20 గంటలపాటు అంధకారంలోకి వెళ్లిపోయాయి. విద్యుత్ అధికారులు సకాలంలో స్పందించినప్పటికి వీచిన ఈదురు గాలులకు దాదాపు మండలంలో 200 దాకా విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాను సరి చేసేందుకు ఇబ్బందులు ఎదురయ్యాయి. వట్టెం మాన్యానాయక్ తండాలో వీచిన ఈదురుగాలులకు రాత్లావత్ భీముడు, ఆంజనేయులు కుటుంబాలు రేకుల షెడ్లు లేచిపోయి నిరాశ్రయులయ్యారు. ఇళ్లల్లో దాచుకున్న ఆహార ధాన్యాలు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. మండలంలో 31.5 మి.మీ. వర్షపాతం కురవడంతో గతంలో కురిసిన వర్షాలకు తోడు ఈ వర్షం అన్నదాతలకు ఊరట కల్పించింది. కొన్ని గ్రామాల్లో సోమవారం విత్తనాలు విత్తేందుకు రైతన్నలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



రేకులు లేచిపోవడంతో నిరాశ్రయులైన గిరిజనులు

## 102 వ రోజు కొనసాగుతున్న దీక్ష

**రేవల్లి, మే 27 ప్రభాతవార్త :** రేవల్లి మండల పరిధిలోని బండరావిపాకుల గ్రామం శ్రీ ఏదుల వీరాంజనేయ ప్రాజెక్టులో బండరాయిపాకుల, కొంకలపల్లి 2015 లో ముంపునకు గురయింది. కొందరికి పునరావాసం డబ్బులు రాలేదు. ముగ్గురికి సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం అందలేదు. 102 రోజుల నుంచి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల తీరుకు నిరసనగా బాధితులు దీక్ష 102 రోజుకు చేరింది. స్పందించడం లేదని వ్యక్తం చేస్తున్నారు. దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు. అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించ మని అన్నారు. నెలల గడుస్తున్నా మాకు పునరావాసం డబ్బులు, కొత్త గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలేదని పాత గ్రామంలో దొంగల బెడద ఉందని మాకు భద్రత కల్పించాలని వారు కోరారు. అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించేది లేదని అవసరమైతే దేనికైనా ముందుకు పోతానని సుకుమార్ రెడ్డి అన్నారు. ఒక టోకెన్ నెంబర్ ఇచ్చారు. కానీ ఎలాంటి నష్టపరిహారం నగదును ఖాతాల్లో జమ్మ చేయలేదని అన్నారు. గ్రామంలో కొందరుటెంటు ఎత్తుకెళ్లారు. దీక్షను భంగం చేయాలని చూస్తున్నారు. నష్టపరిహారం డబ్బులు ఇవ్వాలని, అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కొరుతున్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**ఉప్పునుంతల, మే 27 ప్రభాతవార్త:** రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు అంటకడితే చట్టరిత్యా కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి మంజుల, ఎస్సై లెనిన్‌గౌడ్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని పలు విత్తన కేంద్రాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు రైతులు వివిధ రకాల పంటలను చేసుకోవడానికి విత్తనాలను కొనుగోలు చేసే సందర్భంలో రైతులకు నకిలీ విత్తనాలను అంటగట్టే ప్రమాదం ఉందని వారన్నారు. మండల కేంద్రంలోని రైతు ఆగ్రో కేంద్రం రామకృష్ణ ట్రేడర్స్ తదితర విత్తన కేంద్రాలను వాటిలో నిల్వ ఉంచిన విత్తనాలను ఎరువులు, మందులను తనిఖీ చేశారు. రైతులునకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు. లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని వారు సూచించారు. రైతులు నకిలీ విత్తనాలు, మందులు, ఎరువులు తదితర వాటిపై మోసపోయినట్లు గ్రహిస్తే తగిన ఆధారాలతో తమకు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. విత్త నాలు మందులు కొనే ముందు డీలర్ల వద్ద ఒరిజినల్ రసీదులను తీసు కుని పంట పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని వారు సూచించారు. రైతులకు లూజుగా ఎరువులు గాని, విత్తనాలను గాని అమ్మరాదని విత్తన డీలర్లను వారు కోరారు. రైతుల కొనుగోలు చేసిన విత్తనాలపై ఎలాంటి అనుమానాలు ఉన్న తక్షణమే తమ సమీపంలోని వ్యవసాయ విస్తీర్ణ అధి కారుల దృష్టికి తీసుకురావాలని ఏఓ సూచించారు. ఇప్పటికే ఆయా గ్రామాల ఏఈఓలు రైతులకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పోలీసు వ్యవసాయ శాఖ సంయుక్తంగా నకిలీ విత్తనాలు బెడదను అరికట్టేందుకు కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహం

**ఇటిక్యాల, మే27ప్రభాతవార్త:** మండల పరిధిలోని జింకలపల్లి గ్రామంలోని క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని క్రీడా రంగంలో రాణించాలని కృష్ణ చైతన్యరెడ్డి యువకులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని జింకలపల్లి గ్రామంలో గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు కనుమరుగవుతున్న నేప థ్యంలో క్రీడలను ప్రోత్సహిస్తూ యువకులకు సహాయ సహకారాలు అందిం చేందుకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎం. భాస్కర్‌రెడ్డి కుమా రుడు ఎం. కృష్ణచైతన్యరెడ్డి తన సొంత ఖర్చులతో యువతకు క్రికెట్ ఆట వస్తువులను కొనుగోలు చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత భాస్కర్‌రెడ్డి, యువతబీచుపల్లి మద్దిలేటి, రవి, కిట్టు, నాగమద్దిలేటి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, మే 27 ప్రభాతవార్త:** వెల్దండ మండలం చెర్కూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గడియరాములు కుటుంబాన్ని గంగపుత్ర యువసేన ఆధ్వర్యంలో సోమవారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి రూ.37,500ల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి గంగపుత్ర యువజన సంఘంఆధ్వర్యంలో అండగాఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మైసయ్య, మల్లయ్య, శ్రీను, ఆంజనేయులు, సందీప్, రమేష్, బాలస్వామి, గంగరాజు, కృష్ణయ్య, శివ, ప్రసాద్, నర్సింహ్మ, శశికాంత్ ఉన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే27 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పాఠశాల ప్రారంభంలో పూర్తిచేయాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి ఆదేశించారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో పలు పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటి ద్వారా కొనసాగుతున్న పనులను పర్యవేక్షించారు. జూన్ 10 వరకు పనులు పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా పట్టణం లోని మౌలాలి గుట్ట వద్ద డంపింగ్ యార్డును పరిశీలించారు. పట్టణం లోని వన్‌టౌన్ జంక్షన్ వద్ద ఈఈ, డిప్యూటీ ఈఈతో కలిసి ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కమిషనర్ పరిశీలించారు. ఎలాంటి సాంకేతిక లోపం లేకుండానిరంతరం దిశా వ్యవస్థ పని చేసేలా చూడాలని సూచించారు.



పాఠశాలలో మరమ్మత్తు పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్